విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 13 ఆగస్టు 2025 8 పేజీలు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- వెయ్యి అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ
- నగర పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరుపతిలో మంగళవారం ఉదయం ఘనంగా జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. వే ఫౌండేషన్ అందించిన వెయ్యి అడుగుల త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు పట్టుకుని స్థానిక మహతి ఆడిటోరియం నుండి ఎస్.వి. యూనివర్సిటీ స్టేడియం వరకు ఊరేగించారు. ఈ కార్యక్ర మాన్ని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, టూరిజం శాఖ, ఎస్వి. యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించాయి.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా రెండు వారాలపాటు జరుపు కుంటున్నామని తెలిపారు. జెండా పట్టుకుని ఊరేగడమే కాదు, దేశభక్తిని మన పనుల ద్వారా ప్రతిరోజూ చూపించాలి. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత. యువత దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. భారతదేశం

2లో

రాజకీయాలకు అతీతంగా మెలిగిన నేత చెంచురెడ్డి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు తాటిపర్తి చెంచురెడ్డి రాజకీ యాలకు అతీతంగా మెలగిన నేత అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథనరెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి సోమవారం తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హరినాథరెడ్డి మంగళవారం శ్రీకాళహస్తికి వచ్చి తాటిపర్తి చెంచురెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా హరినాథరెడ్డి మాట్లాడుతూ...

2లో

దాడిలో గాయపడిన పవన్‌కు అన్ని విధాలా అండ

- ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్

2లో

తిరుమలకు వచ్చే వాహనాలకు..

ఫాస్ట్ టాగ్ తప్పనిసరి

ఈ నూతన విధానం ఆగస్టు 15 నుండి విధిగా అమలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వివిధ వాహనాల్లో చేరుకునే భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు, అధిక రద్దీ నివారణ, పారదర్శక సేవలు అందించే దృష్ట్యా ఆగస్టు 15వ తారీకు నుండి తిరుమలకు

2లో

సచివాలయానికి జీతాలు సరే..

విధుల మాత్రం నిల్

విశాలాంధ్ర - పుత్తూరు : ప్రజలకు త్వరిత సేవలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. పుత్తూరులో సచివాలయాలు నిర్లక్ష్యానికి మారుపేరుగా నిలుస్తున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. "సేవ" అనే పేరుతో మొదలైన ఈ వ్యవస్థ ఇప్పుడు "సమస్యల పంపివేత కేంద్రం"గా మారిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్జీవో కాలనీ సచివాలయ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం, సమయానికి రాకపోవడం, వచ్చినా ఫోన్ సంభాషణలు, వ్యక్తిగత పనులకే ప్రాధాన్యం.. ఇదే ఇక్కడి నిత్యచర్యగా మారింది. ప్రజలు ఏ సమస్యతో వచ్చినా సమాధానం ఒక్కటే "ఎంఆర్ఓ ఆఫీసుకి వెళ్లండి..కమిషనర్ ఆఫీసుకి వెళ్లండి."రేషన్ కార్డు, పెన్షన్, పౌర సౌకర్యాలు, పన్నుల సమస్యలు ఏదైనా కావచ్చు, పరిష్కారం ఇవ్వడం పక్కనపెట్టి బాధ్యత నుంచి తప్పించుకోవడమే

2లో

- సమస్యలకు పరిష్కారం కాదు.. పంపివేతే సమాధానం!
- సమయానికి రాని సిబ్బంది, సమాధానం ఇవ్వని అధికారయంత్రాంగం
- సచివాలయాల సేవలు అంతంత మాత్రమే
- మున్సిపాలిటీ పనితీరు ఘోరం
- ఎంఆర్ఓ ఆఫీసుకి వెళ్లండి
- పుత్తూరులో సచివాలయాల కొత్త మంత్రం
- సచివాలయాల పనితీరుపై ప్రజల్లో ఆగ్రహం

దైవదర్శనానికి వెళుతూ..

తిరిగిరాని లోకాలకు

- అదుపు తప్పి కారు బోల్తా
- ముగ్గురు మృతి
- మరో ముగ్గురికి గాయాలు
- జీడినెల్లూరులో విషాదం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: దైవదర్శనం కోసం వెళ్తూ తిరిగిరాని లోకాలకు వెళ్లిన విషాదకర సంఘటన జీడి నెల్లూరు పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది.అదుపు తప్పి కారు బోల్తా పడి ముగ్గురు మృతి చెంది మరో ముగ్గురు గాయాలపాలైయ్యారు.స్థానికుల కథనం మేరకు..గంగాధర నెల్లూరు మండలం వేపంజేరి పంచాయతీ గోవిందరెడ్డి పల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ రెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం తమ స్వగృహం నుండి తమిళనాడు రాష్ట్రంలోని తిరుత్తని మురుగన్ దేవస్థానానికి కావిడి ఎత్తుకొని కారులో బయలుదేరారు.ఈ కారులో విశ్వనాథ రెడ్డి,ఆయన భార్య రేఖ, వదిన చిట్టెమ్మ, అన్న కుమార్తె కీర్తి, అన్న మనవడు షాన్విక్ రెడ్డి , గ్రామస్తురాలు పద్మ, గోవిందరెడ్డి పల్లి నుండి బయలుదేరి వెళ్ళారు.తిరుత్తనికి ప్రయాణి స్తుండగా పల్లిపట్టు నుండి కొద్ది దూరంలో తమిళనాడుకు సరిహద్దులో తర్చూరు హైవే రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్న నేపథ్యంలో అసంపూర్తి గా ఉన్న హైవే బ్రిడ్జి పై నుండి కిందపడిపోయింది.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణి స్తున్న ముగ్గురు చనిపోగా మరో ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి.గాయపడినవారు తమిళనాడు రాష్ట్రంలోని రాణి పేట సీఎంసీలో

2లో

ఉల్లాసంగా ఉత్సాహంగా

(మొదటి పేజీ తరువాయి) మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని, 2050 నాటికి మొదటి స్థానంలో నిలవడానికి యువత కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ... గతంలో జాతీయ పతాకాన్ని కేవలం కార్యాలయాలు, సంస్థల్లోనే ఎగురవేసేవారు. ఇప్పుడు ప్రతి ఇంట్లో జెండా ఎగురవేయడానికి ప్రజలను ప్రోత్సహిస్తున్నాం. సెల్ఫీ పాయింట్ వద్ద తీసిన ఫోటోలను అప్లోడ్ చేస్తే సర్టిఫికెట్ ఇస్తాం. దేశభక్తిని ఒక రోజుకే పరిమితం చేయకుండా ప్రతిరోజూ ఆ స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఈ ర్యాలీలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, డిప్యూటీ మేయర్ మునికృష్ణ, టూరిజం ఆర్డీ. రమణప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్దన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా మెలిగిన నేత చెంచురెడ్డి

(మొదటి పేజీ తరువాయి) శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో అందరికీ అప్పుడుగా... రాజకీయాలకు అతీతంగా మెలిగిన మంచి వ్యక్తి తాటిపర్తి చెంచురెడ్డి అన్నారు. చెంచురెడ్డి రాజకీయ పరిణితి చెందిన వ్యక్తి అన్నారు. తన చిన్నతనంలో ఆయన రాజకీయాలను గమనించే వాడినని హరినాథరెడ్డి చెప్పారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కి పెద్ద దిక్కుగా ఉండేవాడని గుర్తు చేశారు. అలాంటి మంచి నేత మృతి చెందడం రాజకీయాలకు లోటు అన్నారు. చెంచురెడ్డి మృతికి ఆయన సంతాపం తెలియచేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చెంచురెడ్డికి నివాళు లు అర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, జిల్లా కార్యవర్గ సభ్యు లు చిన్నం పెంచలయ్య, నియోజక వర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణకార్యదర్శి రొడ్డగోపి,ఆర్ఎస్‌కేమూర్తి, చారులత తదితరులు పాల్గొన్నారు.

విధులు మాత్రం నిల్

(మొదటి పేజీ తరువాయి) లక్ష్యం అన్నట్లుంది. "అక్కడికే వెళ్ళమంటే ఇక్కడ సచివాలయం ఎందుకు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇంత జరుగుతున్నా.. ఈ పరిస్థితిని పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్లు కూడా చల్లగా చూడటమే గాక, ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోవడం పరిస్థితిని మరింత దారుణం చేసింది. వ్యవస్థ ఎందుకు? ప్రజలకు అందుబా టులో సేవలు ఇవ్వడమే ఉద్దేశం అయితే, అవి లేని సచివాలయాలపై కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఎందుకు? కేవలం భవనాలకే పరిమితమైపోతే, అవి సేవా కేంద్రాలు కాదు.. మ్యూజియంలుగా మారుతున్నాయి. పుత్తూరు మున్సిపాలిటీ పనితీరు ఘోరంగా పడిపోయింది. వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యత వహించే అధికారులపై పర్యవేక్షణ పెంచాలి" అని స్థానికులు గళమెత్తుతున్నారు. సంబంధించిన శాఖ అధికారులు వారిపై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సి ఉంది.

తిరిగిరాని లోకాలకు

(మొదటి పేజీ తరువాయి) చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ సంఘటన జిడినెల్లూరు లో తీవ్ర విషాదం నింపింది.ఒకే కుటుంబం లో ఇలా జరగడం ఆ గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి.

పవన్‌కు అన్ని విధాల అండ

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : దాడిలో గాయపడిన పవన్‌ను పరామర్శించి, అతనికి అన్ని విధాల ప్రభుత్వ సహాయం అందిస్తామని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ హామీ ఇచ్చారు. మంగళవారం రుయా ఆసుపత్రిలో పవన్‌ను కలిసి అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ.., బలహీనులపై దాడులు చేయడం అత్యంత దారుణమని, ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. బాధితుడు పవన్ తెలిపిన ప్రకారం సుమారు 25 మంది దాడి చేసారని, అందులో 16 మందిని పేర్లతో గుర్తించామని, వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. పవన్‌కు అట్రాసిటీ చట్టం కింద లభించాల్సిన అన్ని రాయితీలు అందేలా చర్యలు తీసుకుంటామని జవహర్ స్పష్టం చేశారు. దాడి చేసిన వారు ఎవరైనా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయాలకతీతంగా ఏ దళితుడిపై దాడి జరిగినా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. తిరుపతి వంటి పుణ్యక్షేత్రంలో ఇటువంటి ఘటనలు జరగడం విచారకరమని, ఎస్సీకి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అట్రాసిటీ కేసులో దాడి చేసినవారితో పాటు చూశినవారూ శిక్షార్హులని గుర్తు చేశారు. పవన్‌కు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించామని తెలిపారు. అవసరమైతే ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసును త్వరితగతిన ముగించేలా చర్యలు తీసుకుంటామని, రాష్ట్రంలో ఎక్కడైనా దళితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని జవహర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్యేలు పరసారత్నం, సూరజ్, శ్రీధర్ వర్మ, దళిత సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఫాస్ట్ టాగ్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి) వెళ్లే వాహనాలకు ఫాస్ట్ టాగ్ తప్పనిసరి చేయడం జరిగింది.ఇకపై ఫాస్ట్ టాగ్ లేని వాహనాలను తిరుమలకు అనుమతించడం జరగదు. ఫాస్ట్ టాగ్ లేని వాహనదారుల సౌకర్యార్థం అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఐసిఐసిఐ బ్యాంకు వారి సహకారంతో ఫాస్ట్ టాగ్ జారీ కేంద్రం ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఫాస్ట్ టాగ్ లేని వాహనదారులు ఇక్కడ అతి తక్కువ సమయంలో ఫాస్ట్ టాగ్ సౌకర్యాన్ని పొందిన తరువాత మాత్రమే వారి వాహనాలను తిరుమలకు అనుమతిస్తారని మరొకసారి తెలియజేయడమైనది. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని టీటీడీకి సహకరం చాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి నియామకం కోసం దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర– సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకం కోసం ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు స్థానిక దేవాదాయ శాఖ ఈవో లత పేర్కొన్నారు.రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు మేరకు ఆశావహులు వారి దరఖాస్తులను దాఖలు చేసుకోవడానికి 2025 ఆగస్టు 27 తేదీ వరకు తుది గడువు అన్నారు. దరఖాస్తులను తిరుపతి ఎండోమెంట్ శాఖ కార్యాలయానికి గాని, సురుటుపల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో గాని సమర్పించుకోవచ్చని ఈ సందర్భంగా ఆలయ ఈవో లత చెప్పారు. దరఖాస్తు స్వీకరణ ఆగస్టు 8వ తేదీ నుంచి ప్రారంభమైందన్నారు. అందువల్ల పని వేళలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:00 లోపు ఆశావహులు వారి దరఖాస్తులను గడువుకు లోపు సమర్పించాలన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర – పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు అంగన్వాడి కేంద్రాలలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలను మింగించే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి యుపిహెచ్సి పాతపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మున్సిపల్ మేనేజర్ ఖాదర్ బాషా పాల్గొని నులి పురుగు లా నివారణ పద్ధతులను తెలియజేశారు తప్పకుండా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్క 19 లోపు వారందరూ 400 ఎంజి మాత్రలను చప్పరించి మింగాలని తెలియజేశారు వీటిని వాడడం వలన మన కడుపులో ఉన్న నులిపురుగులు ఏలిక పాములు బద్దె పురుగు నాశనమవుతాయని ఎందువలన పిల్లలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండి వారి యొక్క హెచ్ బి స్థాయిలు పెరిగి ఐరన్ లోపం లేకుండా వారు అన్ని రంగాలలోనూ ముందడుగు వేయుటకు అవకాశం ఉండును ఈ నులిపురుగులు మన శరీరంలో ప్రవేశించకుండా శుభ్రత పాటించాలని భోజనము చేయుటకు ముందు మలవిసర్జన తర్వాత తప్పక సబ్బుతో చే%ు%తులను శుభ్రం చేసుకోవాలని అలాగే గోళ్లను కత్తిరించుకుని శుభ్రంగా ఉంచుకోవాలని మనము వండే కూరగాయలు ఆకుకూరలు తినే పండ్లు వేడి నీటితో శు భ్రం చేసిన తర్వాత తినాలని బయట తిరుగునప్పుడు తప్పక చెప్పులను కాళ్లకు వాడాలని మట్టిలో ఆడుకున్న తర్వాత తప్పక సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలని పిల్లలకు తెలియజేశారు అలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 13,210 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలియజేశారు. మిస్ అయిన వారు మాపాప్ దినము ఆగస్టు 20వ తేదీ తప్పక మాత్రలు పంపిణీ జరుగుతుందని తెలియజేశారు ఈ సమాజంలో నులిపురుగులు లేని ఆంధ్రప్రదేశ్ సాధించడమే ముఖ్య లక్ష్యమని తెలియజేశారు.

శెట్టిపల్లి భూముల సమస్యకు..

త్వరలో పరిష్కారం

- జిల్లా కలెక్టర్ వెంటేశ్వర్ హామీ..
- శెట్టిపల్లి భూముల డిజైనింగ్, మ్యాపింగ్ పూర్తి చేసాం
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి : శెట్టిపల్లి భూముల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ వెల్లడించారు. మంగళవారం తిరుపతి తుడా కార్యాలయంలో శెట్టిపల్లి భూముల సమస్యలపై తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి భూముల రైతులు, ఫ్లాట్స్ కొనుగోలుదారులు జిల్లా కలెక్టర్ ను, తుడా చైర్మన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. శెట్టిపల్లి భూముల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని కలెక్టర్ తెలియజేశారు. శెట్టిపల్లి భూములపై ఇప్పటివరకు 60కి పైగా కేసులు నమోదయ్యాయని అయినా కూడా ప్రజల ప్రయోజనం దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళు తున్నామని వివరించారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కూడా శెట్టిపల్లి భూముల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తు చేశారు. వీలైనంత త్వరగా రైతులకు, ప్లాట్ కొనుగోలుదారులకు భూములను అప్పగించడం జరుగుతుందన్నారు.తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పరిష్కారం కానీ శెట్టిపల్లి భూముల సమస్య తన మొదటి అజెండగా తీసుకొని తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి గారితోను, జిల్లా ఇన్చార్జి మంత్రి గారి తో చర్చించి ఒక కొలిక్కి తీసుకువచ్చామని తెలియజేశారు. ఇప్పటికే భూములు మ్యాపింగ్, డిజైనింగ్ పూర్తి చేసామని కార్పొరేషన్ నుంచి తుడా కు ఈ శెట్టిపల్లి భూముల ఫైల్ బదిలీ అయిన వెంటనే ప్రభుత్వ అనుమతితో భూములను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

చిత్తూరు పార్లమెంటును

టూరిజం హబ్‌గా తీర్చిదిద్దండి

- కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపి

విశాలాంధ్ర – చిత్తూరు: చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ సర్వీసు ప్రొవైడర్ల సామర్థ్యం పెంపొందించే పథకానికి సంబంధించిన వివరాలను కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖను కోరారు. ఇందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శఖావత్ సానుకూలంగా స్పందించి,వివరాలను తెలియజేసినట్లు ఎంపీ వివరించారు. చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, పర్యాటక రంగానికి పెద్దపీట వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలియజేశారు. దీనికి కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

20న పేటమిట్టలో జాబ్ మేళా

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ , సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 20 తేదీన పూతలపట్టులోని అమరరాజ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ - పేటమిట్టలో బహుళ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ జాబ్ మేళాలో 25 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. టెన్త్ ఇంటర్ ఐటిఐ డిప్లొమా డిగ్రీ , బీటెక్ బి ఫార్మసీ ఎంబీఏ ఉత్తీర్ణులైన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చునని వివరించారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 33 సంవత్సరాల మధ్య ఉండాలి. ఈ జాబ్ మేళాలో ఎంపికయ్యే అభ్యర్థులకు నెలకు రూ.13,000 నుండి రూ.41,000 వరకు వేతనం అందే అవకాశముందని ఆయన చెప్పారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- గేట్‌ధర్నా విజయవంతం

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు డిపో ఎదుట ఎన్ ఎం యు ఏ ఆధ్వర్యంలో ఉద్యమం,ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఆగస్టు 12, 13 తేదీలలో అన్ని డిపోలు/యూనిట్లలో నిర్వహిస్తున్న గేట్‌ధర్నాలు పలమనేరు డిపోలో కూడా ఉత్సాహంగా జరిగాయి.సీనియర్ నాయకుడు కె.వి.రమణ ఆధ్వర్యంలో, రీజినల్ ప్రెసిడెంట్ మోహన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, జోనల్ జాయింట్ కార్యదర్శి యాగం రెడ్డి, డిపో ప్రెసిడెంట్ కేసు బాబు, డిపో సెక్రటరీ ఎన్.ఎం.రత్నం, డెలిగేట్ శ్రీనివాసులు, గ్యారేజ్ ఎంప్లాయిస్ నాయకులు ఢిల్లీ బాబు, హుస్సేన్, ఏడిసిఎల్ ఐ ఉమాపతి, ఎన్ ఎం యు ట్రాఫిక్ ఉద్యోగులు, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ ధర్నాలో పాల్గొన్న పలమనేరు ఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు మాట్లాడుతూ,...ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మాకు నిరసన తప్పలేదు. తక్షణమే %ు=జ% కమిషన్ ఏర్పాటు చేసి, రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలను అమలు చేయాలి. నాలుగు డిఎ టి సరెండర్ లీవులు, మధ్యంతర భృతి, గ్రాట్యుటీ, టెర్మినల్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలి.ప్రక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకల్లో ఉచిత బస్సు పథకం అమలు కారణంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న కష్టాలు, సంస్థకు కలుగుతున్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకొని, హేతుబద్ధమైన విధానంతో 'శ్రీశక్తి' పథకం అమలు చేయాలి.అలాగే, ఆరు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, అర్హులైన సిబ్బందికి పదోన్నతులు కల్పించాలి" అని డిమాండ్ చేశారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ మాట్లాడుతూ....గవర్నర్‌పేట-2 డిపో 4.15 ఎకరాల స్థలాన్ని లులు సంస్థకు బదలాయించే ఉత్తర్వు రద్దు చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలింపును వెంటనే ఆపాలి" అని స్పష్టం చేశారు.జోనల్ జాయింట్ కార్యదర్శి యాగం రెడ్డి మాట్లాడుతూ,"8 వేల ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలి. మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవు ఇవ్వాలి. గ్యారేజ్ సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలి" అని కోరారు.డిపో ప్రెసిడెంట్ కేసు బాబు, డిపో సెక్రటరీ ఎన్.ఎం.రత్నం, గ్యారేజ్ నాయకులు ఢిల్లీ బాబు, హుస్సేన్ మాట్లాడుతూ,"పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమయానికి వేతనాలు చెల్లించాలి. ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండాలి" అని డిమాండ్ చేశారు.మొత్తంగా ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.ఈ ధర్నాలో ఎన్జీఓ సంఘ నాయకులు రమణ, శ్రీనివాసులు, ఇంతియాజ్, పురుషోత్తం, నారాయణ, బాలు తదితరులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.

రాస్-జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత బ్యూటిషన్ కోర్సు ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాస్-జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శివజ్యోతి తిరుపతి నగరంలో మూడు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమం "బ్యూటిషన్" కోర్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన శిక్షణ సంస్థ డైరెక్టర్ డా. ఎం.మోహన్, రాస్ కో-ఆర్డినేటర్ కరుణాకర్ నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. ఎం.మోహన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతివృత్తులు నేర్చుకోవడం అవసరమని,బ్యూటిషన్ కోర్సు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు.ఆదాయ మార్గాలపై అవగాహన కల్పించారు. కరుణాకర్ నాయుడు మాట్లాడుతూ కోర్సు పూర్తిచేసిన మహిళలకు రాస్ పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.తర్వాత బ్యూటిషన్ కోర్సుకు అవసరమైన ముడి సామాగ్రిని పాల్గొన్న మహిళలకు ఉచితంగా అందజేశారు.కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి.సుధాకర్ రెడ్డి, టీచర్ కే.రాజేశ్వరి, శ్రీలతతో పాటు 40 మంది మహిళలు పాల్గొన్నారు.

తుడా బోర్డులో పలు కీలక నిర్ణయాలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) కార్యాలయంలో మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తుడా సెక్రటరీ ఎన్వి శ్రీకాంత్ బాబు తదితర అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టౌన్ అండ్ సిటీ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీ శివయ్య, పురపాలక శాఖ మంత్రి ఓఎస్డీ భాస్కర్ పాల్గొన్నారు. సమావేశంలో సుమారు తొమ్మిది అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుడా పరిధిలోని 20 చెరువుల అభివృద్ధి ప్రతిపాదనకు ఆమోదం లభించింది. తొలి విడతలో చెన్నైగుంట, మంగళం, శెట్టిపల్లి చెరువులను రూ. 8.6 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అలాగే సూరప్పకసం, పద్మావతి నగర్ తుడా లేఅవుట్లలో చదరపు గజం కనీస ధరను రూ. 14 వేలుగా నిర్ణయించి, 13వ విడత వేలం నిర్వహించడానికి ఆమోదం తెలిపారు. శెట్టిపల్లి శాటిలైట్ టౌన్‌షిప్ కోసం ప్రతిపాదించిన 5 కొత్త రహదారి నిర్మాణాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిర్ణయాలతో పాటు మరికొన్ని కీలక ప్రతిపాదనలకు కూడా బోర్డు సమావేశంలో ఆమోదం లభించింది.

ఆశా కార్యకర్తలకు నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా

వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర - పుత్తూరు : ఆశా కార్మికులకు వయోపరిమితి 60నుంచి 62 కు పెంచుతూ ప్రసూతి సెలవులను 180 రోజులకు పెంచుతూ ఆశా కార్మికులు రిటైర్డ్ సందర్భంగా గ్రాజ్వేటిన్ ఇస్తామని సంబంధించి జీవో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు ఆశా కార్యకర్తలకు నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోదండయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్మికులకు 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాల వయసును పెంచుతూ ప్రసూతి సెలవులను 180 రోజులు పెంచుతూ, గ్రాజువిటీ పెంచుతూ జీవో నెంబర్ 94 ఇవ్వడాని ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసీ అనుబంధం"చిత్తూరు జిల్లా సమితి స్వాగతిస్తున్నది. 2018 ఆగస్టు నెలలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన వేతనాలు ఇప్పటివరకు ఇస్తున్నారు ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వ వచ్చిన తరువాత అనేక సమస్యల పరిష్కారంలో జీవోలు ఇవ్వడం శుభ పరిమాణం. ఆశలు పోరాటం చేస్తున్న సందర్భంగా ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధికారానికి వస్తే జీతాలు పెంచుతామన్నారు, ఈరోజు నిత్యవసర ధరలు పెరిగిపోతూ కుటుంబ పోషణ భారంగా మారుతున్నది ఇవ్వడం లేదు సొంత ఖర్చులతో వాళ్లు పని చేస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న దరలకు అనుగుణంగా కార్మికుల కష్టాలను గుర్తించి జీతాలు కూడా పెంచాలని డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా ఆశా కార్మికులకు మెడికల్ ఉద్యోగస్తులకు వర్తింపజేస్తున్న ప్రభుత్వ సెలవు దినాలను కూడా ఆశలకు వర్తింపచేయాలని కోరుతున్నాము. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశాలకు వేతనాలు పెంచుతారని ఆశించాము కానీ ఇప్పటికైనా ప్రభుత్వము వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆశా కార్మికులు ఏఎన్ఎం చేసిన వారిని డైరెక్టుగా ఏఎన్ఎం గా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఏదేమైనా కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాము.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోదండయ్య ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మరి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉషారాణి ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వేలన్ యేసయ్య ముత్తు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి వెంకటమ్మ జాయిస్ అన్నపూర్ణ సెల్వి పాల్గొన్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోషకాలను తీసుకోవడంలో నులిపురుగులు వల్ల ఆటంకం

నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో ఎంఈఓ రవి

విశాలాంధ్ర- సత్యవేడు: పిల్లలు పోషకాలను తీసుకోవడం నులిపురుగుల వల్ల ఆటంకం కలుగుతుందని సత్యవేడు ఎంఈఓ రవి చెప్పారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పలువురు విద్యార్థులకు ఆయన ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ మట్టి ద్వారా సంక్రమించే హెల్మిన్స్ దేశానికి ఒక ముఖ్యమైన ప్రజా ఆరోగ్య సమస్యగా మారింది అన్నారు.ప్రస్తుతం వయసు ఒకటి నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలు దాదాపు 22 కోట్ల మంది దేశంలో నులిపురుగుల ఇన్ఫెక్షన్ వల్ల ప్రమాదంలో ఉన్నట్టు ఒక అంచనా ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ నులిపురుగుల వల్ల రక్తహీనత,పోషక ఆహార లోపం ఏర్పడి శారీరిక అభివృద్ధిని దెబ్బతీస్తా యన్నారు.ఈ నేపథ్యంలోనే పిల్లల్లో నులిపురుగులను సమూలంగా నిర్మూలించడానికి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగానే1-19 సంవత్స రాల మధ్య వయస్సు గల ప్రీస్కూల్ పాఠశాల వయస్సు గల పిల్లలం దరికీ (నమోదు చేసుకున్న,నమోదు చేసుకోని) పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల వేదిక ద్వారా,ఆరోగ్య సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి పంపిణీ చేస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.ఈ మాత్రలను పిల్లలు వాడడం ద్వారా నులిపురుగులను నిర్మూలించుక ోవచ్చునన్నారు.తద్వారా జీవన నాణ్యతను మెరుగుప ెరచడం,ను లిపురుగులను తొలగించడం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ లక్షమన్నారు.అంతకుముందు 375 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్న భోజన విరామ సమయంలో వేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పాండు రంగయ్య,పలువురు ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్కడో చెత్త ఇక్కడ కాల్చడమేమిటి...? గ్రామస్తులు ప్రశ్న

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఎక్కడో చెత్త ఇక్కడ కాల్చడమేమిటి రైతులు గ్రామస్తులు ఆందోళన గురవుతున్న వైనం మండలంలోని గాజుల పెళ్లూరు వ్యవసాయ పొలాలలో మంగళవారం. ఉగ్గుమూడి బస్టాండ్ కు సమీపంగా శివాలయం పక్కన గొర్రెపూడి గిరిజన కాలనీకి సమీపాన ఉన్న చెరువుకు దగ్గరగా అర్ధరాత్రి ఎక్కడో ఉన్న పారిశ్రామిక వాడ లోని వ్యర్థాలను పంట పొలాలలో కాల్చడమేమిటంటు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పారిశ్రామిక వాడల్లోని పరిశ్రమలు వ్యర్థాలను తీసుకు వచ్చి కాల్చడం వారిష్టారాజ్యంగా వ్యవహరించడంతో ప్రజారోగ్యంతో ఆటలాడుకుంటున్నారు గ్రామంలోని కొంతమంది వ్యక్తులు చెత్త కాంట్రాక్టర్ తో కుమ్మక్కై ఇష్టారీతిన చెత్తను కాలుస్తున్నారు. అయితే దీనిపై గ్రామ ప్రజలు పంట పొలాల్లో కావలిగా ఉన్న కాపలాదారులు అక్కడ ఏమి జరిగిందంటూ భయాందోళనకు గురవుతున్నారు. ఆ విషపూరితమైన వ్యర్థాల ద్వారా విషవాయువులు నేరుగా కాలుష్యం రూపంలో దుర్వాసన వస్తున్నదన్నారు. ఈ విషయంపై పలుమార్లు సదరు వ్యక్తికి ఈ చర్యలు చేపట్టకూడదని చెప్పినప్పటికీ. ఇతర ప్రాంతాలలో ఉన్న పారిశ్రామిక వాడల్లోని చెత్త చెదరాలను తీసుకువచ్చి అడ్డుగోలుగా వ్యవహరిస్తూ ప్రజారోగ్యంతో ఆటలాడుకుంటున్నారు.కొంత మంది చెత్తను కాలుస్తున్నారు. అయితే దీనిపై అధికారుల స్పందించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటుచేయాలి : ఏఐటీయూసీ

ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట ఆటో,ట్యాక్సీ యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన దీక్ష

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి - కే రాధా కృష్ణ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ శివ. ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవిలు తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద ఏఐటియుసి కి అనుబంధంగా ఉన్న ఆటో ట్యాక్సీ వర్కర్స్ యూనియన్ నగర సమితుల ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుండి ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని స్వాగతిస్తూ ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్న ఆటో మరియు టాక్సీ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అలాగే ట్రాన్స్పోర్ట్ రంగా సంక్షేమ చట్టం అమలు చేయాలని ప్రధానమైన డిమాండ్లతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిరసన దీక్షను చేపట్టడం జరిగిందిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మునుపు అనేక సభలు సమావేశాలలో మ్యానిఫెస్టోలో కూడా వాహన మిత్రుల కింద 15 వేల రూపాయలు చంద్రన్న బీమా కింద పది లక్షల రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని వాహనాల కొనుగోలు కు 5% వడ్డీతో రుణ సదుపాయం కల్పిస్తామని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి అని వారు డిమాండ్ చేశారురాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి పిలుపు మేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిరసన ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో భాగంగా తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆటో ట్యాక్సీ కార్మికులు పాల్గొనడం శుభ పరిణామం అని ఇప్పటికైనా కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అలాగే ట్రాన్స్పోర్ట్ రంగా సంక్షేమ చట్టం వెంటనే అమలు చేయాలని ఈ సంక్షేమ చట్టంలో 45 సంవత్సరములు నిండిన వారికి 10 వేల రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వాహనాల కొనుగోలుకు రుణ సదుపాయం బ్యాంకుల ద్వారా కల్పిస్తూ 50 శాతం సబ్సిడీతో వాహనాల కొనుగోలుకు ఎలాంటి షూరిటీ లేకుండా కల్పించాలని టోల్ ప్లాజాలలో వాహనాలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన క్రిమినల్ చట్టాలు రద్దు చేయాలని పెనాల్టీలు రద్దు చేయాలని లేనిపక్షంలో రాముల కాలంలో పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని వారి పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి. జింక నాగరాజ్.నాయకులు వెంకటేష్ ఆర్ వి రమేష్. శ్రీనివాసులు రైల్వే బాల. ప్రమీల సతీష్ నాగరాజు పురుషోత్తం రెడ్డి శేఖర. భాస్కర్. పార్వతి. వాణి. జై స్వామి మురళి. జయరాజ్. తదితరులు పాల్గొన్నారు

సంవత్సర పాలనలో చేసిన అభివృద్ధి పనులను వివరించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర - చంద్రగిరి: కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలో మండలంలో చేసిన అభివృద్ధి పనులను ఎంఎల్ఏ పులివర్తి నాని ప్రజలకు తెలియచేశారు. చంద్రగిరి మండలం కల్ రోడ్ పల్లి పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. కల్ రోడ్ పల్లి పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యేకి మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు కర్పూర హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేర్చి ఉందన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో కల్ రోడ్ పల్లి పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. కల్ రోడ్ పల్లి పంచాయతీలో సుమారు 26 పనులకు 3కోట్ల 24 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని నాని తెలిపారు. పంచాయతీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలు సుమారు 80% వరకు పరిష్కారం అయ్యాయని కొన్ని అర్జీలు కోర్టు, ఇతర పరిధిలో ఉండడం వల్ల పరిష్కారం చూప లేదని తెలిపారు.చంద్రగిరి మండలాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే నా ప్రధమ లక్ష్యం అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసి ట్రస్ట్ సేవలు వివరించిన ట్రస్ట్ వ్యవస్థాపకులు

విశాలాంధ్ర - పుంగనూరు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మంగళవారం రోజున ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ అయూబ్ ఖాన్ కలిసి ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలు గురించి ఆయనకు వివరించడం జరిగింది. ట్రస్టు ద్వారా పట్టణ పరిధిలోని కట్ట పైన ఉన్న మున్సిపల్ పార్కు ఏర్పాటుచేసిన సింధూర పార్క్ నామకరణం చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగింది అంతేగాక ప్రసాదూరంలో జరుగు ఉచిత కంటి పరీక్ష శిబిరానికి కలెక్టర్‌ని ఆహ్వానించడం జరిగింది.

తాటిపర్తి చెంచురెడ్డి మృతి తీరని లోటు

- కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు తాటిపర్తి చెంచురెడ్డి మృతి తీరని లోటని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాటిపర్తి చెంచురెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచినా... రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేశారని కలవగుంట భరత్ రెడ్డి కొనియాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో శ్రీకాళహస్తి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తాటిపర్తి చెంచురెడ్డి పేదల మనిషి అన్నారు. న్యాయవాదిగా... ఎమ్మెల్యేగా పేదలకు ఎంతో సేవ చేశారన్నారు. అలాంటి నేత తుదిశ్వాస విడచడం శ్రీకాళహస్తి రాజకీ యాలకు ఎంతో లోటని కలవగుంట భరత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించారు. విద్యారంగ పరిరక్షణకు పోరు సాగించాలని విద్యార్థులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అభి, శివ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చైతు, ముఖేష్, ఆసిఫ్, రవి, అశోక్, అంకయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలును ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఉన్న ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఏఏఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ చేసి సీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పుట్టిందే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సమైక్య యూనియన్ అన్నారు విద్యార్థుల సంక్షేమం కోసం నిత్యం పోరాటం చేసే ఏకైక యూనియన్ ఏఐఎస్ఎఫ్ అని ఆయన పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు తప్ప విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేయలేదు అన్నారు విద్యార్థుల సంక్షేమం సాధన కొరకు ఏఐఎస్ఎఫ్ ఎప్పుడు పనిచేస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు గాలికి..?

వీధులలో చెత్తసేకరణ నిల్ అపరిశుభ్రంగా రోడ్లు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర - నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు సంబంధించిన తుమ్మూరు ఇందిరా కాలనీవాసులు వీధుల్లోకి ప్లాట్ఫార్మ్ పెద్ద పెద్ద చెట్లు వగైరా ఉన్నాయని అత్యవసర పరిస్థితులలో వాహనాలు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని వాటిని తొలగించమని అర్జీ రూపంలో పలు సంతకాలు సేకరించి రెండు నెలల క్రితం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ కి ఇవ్వడం జరిగింది ఈ విషయంపై కమిషనర్ తో మాట్లాడగా వాటన్నిటిని తొలగించి వీధులను పరిశుభ్రంగా ఉంచుతామని హామీ ఇచ్చారు 2 నెలల తర్వాత మళ్లీ కమిషనర్ అని అడగగా సచివాలయం సిబ్బందికి అప్పగించామని వాళ్ళు చూసుకుంటారని చెప్పారు కానీ ప లుసార్లు సచివాలయం ప్లానింగ్ సెక్రటరీని కలిసిన పరిష్కారం మాత్రం శూన్యం ఈమధ్య బదిలీపై వచ్చిన ప్లానింగ్ సెక్రటరీ సాయి రూపాను కలవడం జరిగింది ఆమెతో మాట్లాడగా ఈరోజు వచ్చి నోటీసులు ఇస్తామని చెప్పగా వచ్చి మొత్తం చూసి చెట్లు తొలగించడం జరగదని అవి వీధుల్లోకి 3 ఫీట్ 4 ఫీట్ అవి తొలగించడం జరగదని మాకు చెప్పడం జరిగింది సమస్య తీవ్రంగా ఉందని చెప్పగా మరలా ఇంకొక అర్జీ ఇవ్వమని తర్వాత చూద్దామని వ్యంగంగా చెప్పడం జరిగింది హాస్పిటల్ వెళ్లడానికి కారు రావడం చాలా ఇబ్బందిగా ఉందని చెప్పగా కారు సైజు కూడా ఆమె చెప్పడం జరిగింది ఈ మాటలు విని ఇందిరా కాలనీవాసులు ముక్కున వేలేసుకున్నారు ఇంకేమి చేసేది లేక వాళ్ళందరూ కలిసి సచివాల సిబ్బంది ఇంటి పన్ను కొళాయి పన్ను కట్టమని వస్తే ఎవరు కట్టొద్దని వాళ్ళు మాట్లాడుకొని ఇంటికి వెళ్ళిపోయారు ఇంత జరుగుతుంటే కమిషనర్ ఏం చేస్తున్నట్టు, ఆయన చదువుకున్నప్పుడు ఉద్యోగం చేసేటప్పుడు వచ్చిన అవార్డులు రివార్డులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఖర్చులతో కబోర్డు కట్టి ప్రజా సమస్యలపై మున్సిపల్ కార్యాలయం కి వచ్చినటువంటి ప్రజలకి ఆయన ఏమో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత్ తరపున యుద్ధం చేసి గెలిచిన అవార్డు లాగా ఆయన ఫీల్ అవుతూ అందరికీ చూపించడం జరిగింది కనీసం అందులో కొద్దిగా అయినా ప్రజా సమస్యలపై పట్టించుకుంటే బాగుం టుందని పట్టణవాసులు అంటు న్నారు. అదేవిధంగా తుమ్మూరు పాత ఎమ్మార్వో ఆఫీస్ నుంచి తుమ్మూరు పాత హరిజనవాడ ఇందిరా కాలనీ రోడ్డుకి ఇరువైపులా లైట్లు లేకపోవడం వల్ల చాలామంది వాహనదారులు యాక్సిడెంట్‌కి గురవుతున్నారు, కమిషనర్ కి దళితుల కాలనీ అంటే అంత చిన్న చూపా. దయచేసి ఇప్పటికైనా సూళూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ఇక్కడ ఉన్న స్థానిక నాయకులు ఈ సమస్యకు పరిష్కారంపరిష్కరించవలసిందిగాదళితకాలనీవాసులుకోరుకుంటున్నారు.

విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కత్తెరపల్లి పరిధిలో ఉన్నటువంటి 15 సచివాలయాలలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలు హై స్కూల్స్ అంగన్వాడి స్కూల్స్ గవర్నమెంట్ ఐటిఐ లలో 1సంవత్సరం పిల్లల నుంచి 19 సంవత్సరాల పిల్లలు మొత్తం 8685 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయండి జరిగిందని, ముఖ్యంగా అంగన్వాడి స్కూల్ పిల్లలకు 1- 2 ఇయర్స్ సగం మాత్ర (200 ఎంజి) పొడిచేసి గ్లాసు నీళ్లలో కలిపి తాగించడం, 2- 5 ఇయర్స్ పిల్లలు చప్పరించి మింగే విధంగా,అలాగే 6- టు 19 ఇయర్స్ పిల్లలు మాత్రలు పూర్తిగా మింగేలా తగు జాగ్రత్తలు నియమాలు పాటిస్తూ, ఎన్డిడి ప్రోగ్రాం వైద్యాధికారి వెరిఫికేషన్ లో భాగంగా కృష్ణాపురం ఎంపీ యూపీ స్కూల్ నందు తనిఖీ నిర్వహించడమైనది. అలాగే అక్కడ స్కూల్ పిల్లలకు స్వయంగా ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మింగించడం అయినది. ఈ కార్యక్రమానికి స్కూల్ హెడ్మాస్టర్ అలాగే టీచర్ వైద్య బృందం, పలువురు పాల్గొన్నారు.

ఏపీ మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్‌గా త్యాగరాజన్

విశాలాంధ్ర- చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ మొదలియార్ సంక్షేమం , అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా చిత్తూరు కుచెందిన సిఎస్ త్యాగరాజన్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరుకు చెందిన త్యాగరాజన్ గతంలో తెలుగుదేశం పార్టీ జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగాను పనిచేశారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ మొదలియార్ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం కృషి చేసినందుకు గాను పార్టీ అధిష్టానం ఆయనకు రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించింది.

తెరని దళితవాడ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

- సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు: నగరి మండలంలోని తెరణి దళితవాడలో నివసించు అర్హులు ఆయన ప్రతివారికి ఇంటి స్థలాల కేటాయిం చాలని సచివాలయం కార్యదర్శికి సిపిఐ పార్టీ ఆధ్వర్య ంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది గా పాల్గొన్న సిపిఐ పార్టీ నగరి నియోజ కవర్గ కార్యదర్శ కోదండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారానికి వచ్చిన తర్వాత ఇంటి స్థలాలకు సంబంధించి ఇచ్చిన మీ ప్రకారం గ్రామా ల్లో అరోలైన అర్హులు ఆయన ప్రతివారికి ఆయా పంచాయతీ పరిధి లోని ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూమిలేని చోట ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వినియోగించి ఇంటి స్థలాలు భూమిని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరణి దళితవా డలో ప్రభుత్వా లు మారిన కాని వారికి ఇంటి స్థలాలు మాత్రం ఇవ్వలేదన్నారు. ఎన్నికల అప్పుడు వాటర్గా చూసే రాజకీయ పార్టీలు ఎన్నికల తర్వాత సమస్యలను పట్టించుకోవడం ఆనవాయితీగా వస్తుంద న్నారు. ఇప్పటికైనా నగరి ఎమ్మెల్యే కూడా ఇలాంటి సమస్యల పైన కేంద్రీకరించి నిజ మైన లబ్ధిదారులను గుర్తుంచి ఇంటి స్థలాలు ఇప్పించి పక్క గృహాలు నిర్మించాలని అధికార యంత్రంగా నాదేశించాలని కోరారు . మండ లంలో ఉన్న రెవెన్యూ అధికారులు ప్రతి గ్రామంలో కూడా అర్హులు ఆయన నిరుపేద లకు సచివాలయం ఆన్‌లైన్‌లో పెట్టించి ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేప ట్టాలని సిపిఐ పార్టీ కోరుతుందన్నారు. సమస్యను పరిష్కరించకపోతే అన్ని పంచాయతీ ల్లో అర్హులను గుర్తించి ఇంటి స్థలాల్లో ఇప్పించే విధంగా అధికా రులపై ఒత్తిడి తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేంత వరకు సిపిఐ పార్టీ అధ్వ ర్యంలో పోరాటాల నిర్వహిస్తామన్నారు. అనంతరం తెరని సచివాల య కార్యదర్శి పేదల తర్వాత వ్యక్తిగతర్జీలు ఇప్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శి మాట్లాడు తూ మీరు ఇచ్చిన ఆర్జీలను ఆన్లైన్లో పెట్టించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా , తెరనిగ్రామం కమిటీ నాయకులు తంగరాజ్ లోకేష్ కార్తికేయన్ గిరిబాబు, మురళి, కస్తూరి, కోమల, సరో ప్రేమ అంజలి బుజ్జి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే జైలు శిక్ష

విశాలాంధ్ర - పుత్తూరు : కొత్త విద్యార్థులకు విద్యాసంస్థల్లో భయం లేకుండా, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడానికి యాంటీ ర్యాగింగ్ దినోత్సవం జరుపుకుంటామని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. ఆగస్టు 12వ తేదీ మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో యాంటీ ర్యాగింగ్ సెల్ ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేక దినోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో ప్రేమతో మెలగాలని, వారికి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చి ధైర్యం చెప్పాలని అన్నా రు.. ఈ ర్యాగింగ్ వ్యతిరేక దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పుత్తూరు పట్టణంలో ప్రముఖ న్యాయవాది రాజేష్ హాజరై ప్రసంగించారు. రాజేష్ మాట్లాడుతూ ర్యాగింగ్ చేసే వారిపై పోలీస్ కేసు నమోదు అయితే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని జైలు శిక్షతో పాటు జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.. ర్యాగింగ్ చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ న్యాయ వాది రాజేషు కూలంకషంగా వివరించారు. యాంటీ ర్యాగింగ్ సెల్ సమన్వయకర్త డాక్టర్ సి. వెంకట కృష్ణయ్య విద్యార్థిని విద్యా ర్థుల చేత ర్యాగింగ్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్ర మం లో డాక్టర్ సి. వెంకట కృష్ణయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుజన, డాక్టర్ కే. శ్రీదేవి, డాక్టర్ కే. శ్రీనివాసులు, పి. సూర్య బాబు,డాక్టర్ఆర్.బి.వాణిశ్రీ, డాక్టర్ ఎ. దేవకి, డాక్టర్ పి.గాయత్రి, డాక్టర్ జె. కోటేశ్వరరావు ఎస్. పద్మావతి, డాక్టర్ పి. వరలక్ష్మి తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర - రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గంగ జాతర మహోత్సవాలు మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ అనంతరం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి తొలి హారతి పట్టి ప్రధానంగా జాతర మహోత్సవ వేడుకలను ప్రారంభించారు. నూతన ంగా అమ్మవారికి బహూకరించిన బంగారు పూత వెండి కవచాన్ని అలంకరించడంతో ఈ సంవత్సరం జాతరలో అమ్మవారు ప్రత్యేకంగా భక్తులను ఆకట్టుకున్నారు. జాతర సంద ర్భంగా ఆలయం ఆవరణలో ఏర్పాటుచేసిన విశేష పుష్ప అలంకరణలో అమ్మవారు భక్తులను కనువిందు చేశారు. ఉదయం నడివీధి గంగమ్మ త్రిశూలం వద్ద గంగమ్మ తల్లికి ఎంతో ప్రీతివంతమైన రాగి అంబలీ పోసి కాయ కర్పూరాలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు గంగమ్మ గుడి ఆలయం ఆవరణలో పొంగళ్ళు పెట్టి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రేణిగుంట అర్బన్ సీఐ జై చంద్ర, ఎస్ఐ నాగరాజు ప్రత్యేక బందోబస్తు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠినచర్యలు : డిఎస్పీ గీతా కుమారి

విశాలాంధ్ర - గూడూరు : గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామనీ గూడూరు డీఎస్పీ గీతా కుమారి పేర్కొన్నారు. గూడూరు పట్టణం లోని గూడూరు డివిజన్ పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. దుకాణం గొడవ నేపథ్యంలో దుకాణదారున్ని ఇబ్బంది పెట్టాలని షాపులో గంజాయి పొట్లాలు ఉంచిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. . గూడూరు డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఈ క్రమంలో ఇటీవల గూడూరు వన్ టౌన్ కు చెందిన ఇద్దరు యువకులు గంజాయి విక్రయిస్తుండగా వారిని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా హాస్పిటల్ రోడ్డులో ఒక దుకాణం గొడవ నేపథ్యంలో దుకాణంలో ఉన్నటువంటి వ్యక్తిని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశపూర్వకంగా నయుం అనే యువకుడు సుమారు 600 గ్రాముల గంజాయి పొట్లాలను దుకాణంలో ఉంచి గంజాయి మెడికల్ షాప్ లో విక్రయిస్తున్నట్లు ప్రచారం చేశారన్నారు. గూడూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించిన అనంతరం నయుం ఉద్దేశపూర్వకంగా చేశారని రూజువైందని అతనిని అదుపులోకి తీసుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు . గూడూరు డివిజన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్న మరియు సేవిస్తున్న పోలీసులకు సమాచారం అందించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా వినాయక చవితి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవాలు జరిపే వారు పోలీస్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమ తులు తీసుకోవాలని , అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సీఐ శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

తాటిపర్తి చెంచురెడ్డి మృతి తీరనిలోటు

- ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ ఎమ్మెల్యే తాటి పర్తి చెంచురెడ్డి మృతి తీరని లోటని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అన్నా రు. శ్రీకాళ హస్తిలో మంగళవారం తాటిపర్తి చెంచురెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి మాట్లా డుతూ...తాటిపర్తి చెంచురెడ్డి చాలా మంచి నేత అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేశారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సుధీర్ రెడ్డి కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి మృతికి సంతాపం

విశాలాంధ్ర - పుత్తూరు : శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సంతాపం తెలిపారు. రిటైర్డ్ జడ్జి టి.దొరస్వామి ఆయన తనియుడు సత్యవేడు నియోజకవర్గ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా క్రియా శీలక కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ నుండి స్పందిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విశ్రాంతి జడ్జి దొరస్వామి.విద్యార్థి దశలోనే చెంచు రెడ్డితో స్నేహం ఏర్పడిందని, కళాశాల రోజుల్లో ఒకే గదిలో చదువుకున్న అనుబంధాన్ని మరువలేమని గుర్తుచేశారు. వెంగళరావు కాలంలో చెంచు రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చారు అప్పట్లోనే ఆయన గెలుపు కోసం అందరూ కృషి చేశారని స్మరిస్తూ విజయం సాధించిపెట్టిన సందర్భాలను స్మరిం చుకున్నారు. ఆయన మరణం రాజకీయ రంగానికి తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు. ఆయనకు ఆత్మశాంతి కలగాలని భగవంతుని కోరారు.

క్రీడల్లో శ్రీ సరస్వతి శిశు మందిరం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం విద్యార్థిని విద్యార్థులు విద్యా భారతి-ఆంధ్ర ప్రదేశ్ సంస్థలో అనంతపురం సమితి స్థాయి ఆటల పోటీల్లో అనంతపురం జిల్లా పామిడిలో జరిగిన ఆటలపోటీలలో శ్రీ సరస్వతి శిశు మందిరం గూడూరు పాఠశాల విద్యార్థులు (బాలురు, బాలికలు) పాల్గొని అథ్లెటిక్స్ లో రెండు, మొదటి బహుమ తులు, మూడు రెండవ బహుమతులు సాధించారు. వీరిని అభినందిస్తూ పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళిరెడ్డి, పాఠశాల కార్యదర్శి, టెన్ని కాయిట్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బండి శ్యామ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) పాఠశాల సమితి కార్యదర్శి చిప్పల వెంకట రమణయ్య, ప్రధానాచార్యులు రంగనాయకులు, ఉపాధ్యాయులు,విద్యార్థులనుఅభినందించారు.

మాధవ్ సభకు తరలిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతిలో మంగళవారం జరిగిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సభకు శ్రీకాళహస్తి నుంచి ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. భారత్ మాతా కీ జై... నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి... జై బీజేపీ జై జై బీజేపీ అంటూ నినాదాలు చేశా రు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ... దేశం కోసం, ధర్మం కోసం, దేశ పరిర క్షణ కోసం ఏర్పడిన పార్టీయే భారతీయ జనతా పార్టీ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, జీపాలెం తేజోవతి, చింతం రాజా రాయల్, రమణారెడ్డి, జాన్ మధుకర్, యతీంద్ర రెడ్డి, సురేష్, భీమవరం నరేష్, కార్తీక్, యమునా రెడ్డి, మునివేలు, వంశీరెడ్డి, మేకల గురవయ్య, అశోక్, వేణు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బంగారమ్మ ఆలయంలో అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని శ్రీ బంగారమ్మ ఆలయంలో అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పుష్పాలు, నిమ్మకాయలతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కు బడులు తీర్చుకున్నారు. అమ్మవారికి పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం పెట్టారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే.ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగ నాద మొదలి యార్, కార్యదర్శి చంద్రశేఖర్ యువత భక్తులు పాల్గొన్నారు.

పద్మగిరి శ్రీ దండాయుధపాణి స్వామి

ఆడికృత్తిక మహోత్సవం కు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తనపల్లి పంచాయతీ పరిధిలోని పద్మగిరి కొండపై వెలసిన శ్రీ దండాయుధపాణి స్వామి దేవాలయంలో ఆడికృత్తిక మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 16వ తేదీ శనివారం మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు షణ్ముఖ స్వామి తెలిపారు. మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 13వ తేదీ బుధవారం స్వామివారికి తిరుమంజనం, 14వ తేదీ గురువారం ధ్వజారోహణం, 15వ తేదీ శుక్రవారం భరణి అభిషేకం, పట్టు వస్త్రాల సమర్పణ, 16వ తేదీ శనివారం ఆడికృత్తిక మహోత్సవం ఘనంగా జరుగుతాయని వివరించారు. భక్తుల సౌకర్యార్థ ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీరు, అన్నప్రసాదం వితరణ వంటి ఏర్పాట్లు చేశామని,దర్శనానికి వచ్చే భక్తులు తమ వాహనాలను కొండ దిగువన పార్కింగ్ చేసి దేవస్థానానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు విజయసింహా రెడ్డి,బాలచంద్ర రెడ్డి, హేమంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

మహిళపై దాడి

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు నగరం గంగాసాగరం వద్ద మహిళపై దాడి చేసి ఆమె చెవిలో ఉన్న బంగారు కమ్మలను లాక్కెళ్ళిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గంగాసాగరం వద్ద కూలి పని కోసం గంగాధర్ నెల్లూరు చెందిన వసంతమ్మ వెళ్ళింది. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేసి చెవిలో ఉన్న బంగారు కమ్మలను లాక్కొని పారిపోయారు. దీనిపై వసంతమ్మ చిత్తూరు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతుంది.

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర- పుత్తూరు :వడమాల పేట వడమాల పేట మండలం ప్రాంతంలో జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమము లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలోని మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు 12 8 2025 తేదీన ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న ప్రీస్కూల్ పిల్లలకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్ర ఇవ్వడం జరిగినది నులిపురుగుల నుండి రక్షణకు ఆహార లోపం లేకుండా ఉండడానికి శారీరక మరియు మానసిక ఎదుగుదలకు మరియు పోషకాల గ్రాహ్యతను మెరుగుపరచడానికి పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో వడమాలపేట మండలంలోని 43 అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ కేంద్రం టీచర్లు ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశ ఏఎన్ఎం ఎం ఎల్ హెచ్పి ద్వారా ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ టాబ్లెట్లు మధ్యాహ్నం భోజనం పెట్టిన తర్వాత ఈరోజు ఇప్పించడం జరిగినది. ఈరోజు గైర్హాజరైన పిల్లలకు ఆగస్టు 20వ తారీఖున ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతి బి గీతాంజలి రెండు అంగన్వాడీ కేంద్రాలలో ఎస్వీపురం గంధపు హెచ్ డబ్ల్యు పాల్గొనడం జరిగినది.

డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి:ఎస్సై

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. నిబంధనలు పాటించకుంటే జరిమానాలు విధించబడతాయని ఎస్సై విశ్వనాథ నాయుడు ఆటో డ్రైవర్లకు వివరించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూఆటో డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరి. ఆటో నడపడానికి, లైసెన్స్ కలిగి ఉండటం చట్టపరమైన అవసరం, ఇది విలువైనది. లైసెన్స్ లేకుండా ఆటో నడపడం చట్టవిరుద్ధం,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. నిబంధనలు పాటించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు వస్తాయన్నారు. లైసెన్స్ పొందడం ముఖ్యం కాదు దాన్ని ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవడానికి ఆసక్తి చూపాలన్నారు. బజార్ వీధులు ఆటోలను రోడ్డుకు అడ్డంగా ఉంచకూడదు అన్నారు. క్రమంగా ఆటోలు నడపాలన్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితంగా ఆశా వర్కర్స్‌కు జీవో విడుదల

పోరాటం ఫలితాన్నిచ్చింది: ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర - పుత్తూరు :పోరాట ఫలితంగానే ప్రభుత్వం ఆశా వర్కర్స్‌కు జీవో విడుదల చేసిందని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీవోను చూపెడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. హేమావతి, చాముండేశ్వరి అలాగే పుత్తూరు ఏఐటియుసి కార్యదర్శి మహేష్ చంద్రబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో పీహెచ్సీ నుండి వైద్యశాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు గతంలో నిర్వహించాలని ఆ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద డిఎంహెచ్ఓ ఆఫీస్ వద్ద అనేక ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కూటమి నేతలను కలిసి అనేక సందర్భాలలో ఏఐటియుసి ఆధ్వర్యంలో గల ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం కలిసి సమస్యలపై గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ జీవోలు విడుదల చేయాలని పెద్ద ఎత్తున పోరాటాలు సాగాయి అందుకు స్పందించిన ప్రభుత్వం నేడు జీవోను విడుదల చేయడం జరిగింది ఆశా వర్కర్లకు ప్రభుత్వం తీపి కబురు అందిస్తూ జీవోను విడుదల చేయడం జరిగిందన్నారు. ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుందని ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

.ప్రసూతి సెలవులు: మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ఇస్తారు. 2.వయస్సు పరిమితి ఎ ఎస్ హెచ్ ఏ వర్కర్ గా పనిచేయడానికి గరిష్ట వయసు 62 సంవత్సరాలు. గా నిర్ణయించారు. 3.గ్రాట్యుటీ (సేవా విరమణ చెల్లింపు) సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50% అంటే ?5,000 చెల్లిస్తారు. గరిష్టంగా మొత్తం ?1,50,000 వరకు ఇస్తారు. ఇది రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత అందించడమే లక్ష్యం. లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించుకుంటుంది అయితే ఇంకా చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటిని కోలా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి విడుదల చేయాలని కోరారు. ఆశా భక్తులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని పని భద్రత కల్పించాలని డిఎంహెచ్వో గారి సంతకంతో గుర్తింపు కార్డులు ఇవ్వాలని మిగిలిన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని వాదుకోరారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసుకుని స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సీనియర్ నాయకులు ధనలక్ష్మి మారెమ్మ మై మునిషా స్వర్ణ దీపా అంకమ్మ ప్రభావతి సెల్వ రాజా ఆచారి శరవణ అంకమ్మ అంకమ్మ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - పుతలపట్టు : పట్టుపూతలపట్టు ఎంపీ స్కూల్లో విద్యార్థులకు డాక్టర్ వినయ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణలు డి వార్మింగ్ మాత్రలను మింగించారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూతలపట్టు ఎం. పి. స్కూల్ నందు విద్యార్థులకు వారు ఈ మాత్రం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ మింగించారు. విద్యార్థుల్లో నులిపురుగులు ఉండడం వలన రక్తహీనత ఏర్పడుతుందని తద్వారా వివిధ రకాల వ్యాధులకు గురవుతారన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండకపోతే మంచి విద్యను అభ్యసించలేక పోతారు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంవత్సరానికి రెండు పర్యాయాలు విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజులు మాత్రలను మింగించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఈ మాత్రను వేసుకోవాలని ఈ సందర్భంగా పూతలపట్టు వైద్యాధికారి డాక్టర్ వినయ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాసలమని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి: ఎంపీపీ

విశాలాంధ్ర -ఓజిలి: ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ గద్దం అరుణా రెడ్డి అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మండల సర్వసభ్య సమావేశము లో పాల్గొని ఎంపీపీ అరుణారెడ్డి మాట్లాడుతూ మండలంలో మెరుగైన మౌలిక వసతులను ప్రజలకు కల్పించాలన్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది సకాలం లో సచివాలయానికి హాజరు కావాలని ఆమె తెలియచేశారు. .ఆర్మీనిపాడు ఎంపీటీసీ రఘురామరాజు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అర్హులైన వారందరికీ నగదు జమ కాలేదని ఆయన ప్రశ్నించగా మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ నగదు వారి అకౌంట్లో జమ అవుతుందని తెలియ జేశారు. అయితే అర్హులైన రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలన్నారు ఎంపీపీ అరుణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పద్మావతి, ఏపీవో చిన్నయ్య, ఏ పి యం పద్మమ్మ, డాక్టర్లు, వివిధ శాఖల ఏ ఈ లు, సచివాలయం సిబ్బంది సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు నులిపురుగుల నిర్మూలన గుళికల పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు 50 అంగన్వాడి కేంద్రాలు మరియు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 1సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన సుమారు 3590 మంది విద్యార్థులకు మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ గుళికలను పంపిణీ చేయడం జరిగిందని ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి పూజిత తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన పిల్లలకు 100 ఎం. జి పొడి చేసి నీటితో పాటు ఇవ్వడం జరిగిందని మిగిలిన వారికి 200 ఎం. జి గుళికలను నీరుతో ఇవ్వడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో సుమారు పంచాయతీ పరిధిలోని 95 శాతం పిల్లలకు ఉపాధ్యాయుల సహాయంతో దగ్గరుండి పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో విద్యాధికారి బాలు , ప్రమీళ,వేణమ్మ, మరియు ఏఎన్ ఎంలు ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పరీక్షలు బాగా రాయండి:ఎంఈవో-2

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం విద్యార్థులు కోరారు. మండలంలో మంగళవారం నెలవాయి, కల్లివెట్టు, వెస్ట్ వరత్తూరు ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ ఏ 1 పరీక్షలను పరిశీలించారు. నెలవాయి పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. అనంతరం ఆయన పరీక్షలు రాస్తున్న విద్యార్థులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్షలు రాయాలి. విద్యార్థులు పరీక్షలు బాగా రాయడంతో పరీక్షలు బాగా రాయడానికి చిట్కాలు పాటించాలన్నారు. పరీక్షలకు ముందుగా సిద్ధం కావడానికి వీలైనంత త్వరగా చదవడం ప్రారంభించాలి. ఒక ప్రణాళిక బద్ధంగా సిద్ధపడాలన్నారు. అనంతరం డివార్మింగ్ మాత్రలు విద్యార్థులకు వేశారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18లోపు క్రీడా ప్రతిభా అవార్డుల కోసం దరఖాస్తులు సమర్పించాలి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : ఆగస్టు 29న ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా, 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాఠశాల ఆటలలో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులు - 2025 అందజేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కేవిఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టీమ్ ఈవెంట్లు, వ్యక్తిగత ఈవెంట్లలో ప్రతిభ చూపిన పాఠశాలలకు ఆగస్టు 18 సాయంత్రం 4 గంటలలోపు తిరుపతి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని గడువు తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

నులిపురుగులను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: నులిపురుగులను నిర్మూలిద్దామని ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చియ్యవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కాసరం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా దేవేంద్ర మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారావు, సుహాసిని, కాసరం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాటిపర్తి చెంచురెడ్డికి పలువురి నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అనారోగ్యంతో మృతి చెందిన శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డికి మంగళవారం పలువురు నివాళులు అర్పించారు. వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి. మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి. మాజీ ఎమ్మెల్సీ జయచంద్రారెడ్డి, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి సీకే లావణ్య, ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు శ్రీనివాసులు, ఉన్నం వాసుదేవనాయుడు, టిడిపి సీనియర్ నేత లక్కమనేని మధుబాబు, టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు,తో పాటు పలువురు ఆయనకు నివాళులు అర్పించారు. చెంచురెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

కలెక్టరును కలసిన కమిషనరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు భవానీ ప్రసాద్ మంగళవారం తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. భవానీ ప్రసాద్ సోమవారం కమిషనరుగా బాధ్యతలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతి కలెక్టరేట్ కు వెళ్లి కలెక్టరును కలిశారు.

ముక్కంటి ఆలయానికి గొడుగులు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం చెన్నైకు చెందిన భక్తులు గొడుగులను విరాళంగా అందజేశారు. చెన్నైలోని శ్రీ రామానుజ కైంకర్య ట్రస్ట్ సభ్యులు మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చి గొడుగులను అధికారులకు అందజేశారు. డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈవో విద్యాసాగర్ రెడ్డి గొడుగులను స్వీకరించారు. ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన పీఏసీఎస్ ఛైర్మన్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాలకు ఇటీవల పీఏసీఎస్ ఛైర్మన్లుగా నియమించబడిన బత్తిరెడ్డి, బీమాల భాస్కర్, మహేష్ రెడ్డి, భాస్కరకరెడ్డి కలసి మంగళవారం శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఊరందూరులోని ఎమ్మెల్యే స్వగృహం లో ఈ సన్మానం జరిగింది. పీఏసీఎస్ ల అభివృద్ధికి పాటు పడతామని ఈ సందర్భంగా వారు తెలిపారు. తమకు ఈ పదవులు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి వారు కృతజ్ఞతలు తెలియచేశారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి

-రవికుమార్ నాయుడు.జెడ్పి సీఈఓ

విశాలాంధ్ర-వెదురుకుప్పం:వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని జెడ్పి సీఈఓ రవికుమార్ క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలిచ్చారు.మంగళవారం మండలంలోని ఇనాం కొత్తూరు పంచాయతీ లో నిర్వహిస్తున్న ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం పరిస్థితుల నేపథ్యంలో గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు.పరిశుభ్రమైన తాగునీరు అందించాలన్నారు.దోమలు వృద్ధికాకుండా చూడాలన్నారు.పంచాయతీ అధికారులు గ్రామాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పురుషోత్తం,పంచాయతీ కార్యదర్శి ఇందు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ అదుపుతప్పి ఒకరి దుర్మరణం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల సమీపం లోని కూటోళ్ళ వంక పెద్దామ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో కోట్రెపల్లి గ్రామపంచాయతీ అధ్యక్షుడు బి వేణుగోపాల్ రెడ్డి (58) సంవత్సరాలు మృతి చెందడం జరిగినది. ఈయన మంగళవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల సమయంలో బైరెడ్డిపల్లి నుండి తమ స్వగ్రామమైన కోట్రేపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలుస్తున్నది. బైరెడ్డిపల్లి పోలీసు వారు కేసు నమోదు చేయనున్నట్లు తెలియజేశారు.

గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంటలో రెండు రోజులపాటు జరిగే గంగ జాతరలో మంగళవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకున్నారు.ముందుగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి ఆలయ సాంప్రదాయాలతో వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా గంగమ్మ తల్లిని రేణిగుంట ప్రజలకు ఎప్పటికీ నీటి కొరత రాకూడదని ఎల్లప్పుడు మంచినీరు సమృద్ధిగా ఉండాలని ముక్కుకున్నానన్నారు. గంగమ్మ గుడిని మరింతగా అభివృద్ధి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

"అనిశెట్టి రజిత మరణం తీరని లోటు"

విశాలాంధ్ర - పలమనేరు :అనిశెట్టి రజిత మరణం సాహిత్య లోకానికి తీరని లోటు" అని పలమనేరు రచయితలు పేర్కొన్నారు. ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత నిన్న రాత్రి వరంగల్ లో గుండెపోటుతో మరణించారు. కవి, ఉద్యమోవ జీవి, ప్రజాస్వామికవాది, నిరంతర అధ్యయనశీలి అనిశెట్టి రజిత ఆకస్మిక మరణం తెలుగు సాహిత్యలోకానికి తీరని లోటని పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్, కార్యదర్శులు డి.కుమార స్వామి రెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసీనాథం నాయుడు , పుష్ప, గ్రంథాలయ అధికారి హేమకుమార్ సంతాప ప్రకటనలో తెలిపారు.రచయితలు దోర్నాదుల సిద్ధార్థ, చంద్రశేఖరయ్య, సయ్యద్ మొహియుద్దీన్, గండికోట వారిజ,రెడ్డెమ్మ, వార్తకవి ప్రసన్న లక్ష్మి, మల్లిచెట్ల దేవేంద్ర తదితరులు అనిశెట్టి రజిత మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

దళిత పథకాలను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - పాకాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన దళిత పథకాలను పునరుద్ధరించాలని పగటమర్రి చైర్మన్ సుధాకర్ అయ్యా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జవహర్ ను కోరారు.. మంగళవారం తిరుపతికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్సీ కమిషన్ చైర్మన్ కె.యస్.జవహర్ ను. పాకాల అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాణిపాకం సుధాకరయ్య,రాష్ట్ర యస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పూరిమిట్ల కుమారమ్మ తదితరులు ఆయనను కలిసి గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన 28 దళితపథకాలను పునరుద్ధరించాలని కోరారు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోపాకాల గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు కాలప్ప ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బెస్త కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మన శ్రీధర్

విశాలాంధ్ర - తడ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ మరియు సంక్షేమ చైర్మన్ గా బొమ్మన శ్రీధర్ ను తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నియమించింది.మంగళవారం మంగళ గిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బొమ్మన శ్రీధర్ ను ఎంపిక చేసారు.తడ మండల వాటంబేడు గ్రామం లో బెస్త కులానికి చెందిన శ్రీధర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో విశేష సేవలు అందించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన శ్రీధర్ కు ఈ పదవి రావడం పట్ల స్థానిక మత్స్యకార నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా ఐలవ్‌యు నమూనా

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని హోలీ క్రాస్ సర్కిల్ సమీపంలో ఐ లవ్ యు సులూరుపేట అనే నమూనా స్టీల్ లెటర్స్ తో అందముగా తయారుచేసిన నమూనాను సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ చే, మున్సిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత రెడ్డి, కమిషనర్ చిన్నయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, తిరుపతి జిల్లా బీసీ సెల్ నాయకులు చిట్టేటి పెరుమాళ్, తెలుగుదేశం పార్టీ యువ రాష్ట్ర నాయకుడు పచ్చ మాధవ నాయుడు, తడ మండల టిడిపి నాయకులు బొమ్మన ఏకాంబరం, అలీ భాయ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం..

పోరు సాగించాలి

- ప్రభుత్వ బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి
- విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలి
- విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి

విశాలాంధ్ర - తిరుపతి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తిరుపతి నగరంలో వివిధ సంక్షేమ హాస్టల్ నందు, ఎస్వీ యూనివర్సిటీ నందు నిర్వ హించుకో వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చలపతి, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, సి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్న టువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ పని కొనియాడారు. ఆగస్టు 12 1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు.విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ది కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు.దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి చరిత్రను చెరిపివేసి దేశం కోసం బ్రిటిష్ వారికి తొత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశా ల్లో చేర్చడాన్ని తప్పుపట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకంలో చాలా శరతులు పెట్టి చాలామంది విద్యార్థులకు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు, విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. యువగలం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వ అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మోహన్, వినయ్ నగర నాయకులు అశోక్, పవన్, విష్ణు, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం

- తిరుపతిలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తిరుపతి అర్బన్ కొర్లగుంటలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా మాత్రలు మింగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 1 నుంచి 19 ఏళ్ల వయస్సు గల 4,97,511 మంది విద్యార్థులకు నేడు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో రక్తహీనత తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. గైర్హాజరైన వారికి ఆగస్టు 20న మాప్-అప్ డే లో మాత్రలు ఇస్తారని పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ... అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయుల సమన్వయంతో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్తహీనత నివారణ, చేతుల పరిశుభ్రత, నులిపురుగుల నివారణ, బహిరంగ మల విసర్జనకు బదులుగా మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఇఓ శ్రీ కుమార్, స్టేట్ నోడల్ ఆఫీసర్లు డా. శ్రీనివాస వర్మ, డా. సౌజన్య లక్ష్మి, డిపిఎమ్ఓ డా. శ్రీనివాసరావు, ఆర్బిఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డా. రెడ్డి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డా. సింధు, డిప్యూటీ డెమోలు కిరణ్ కుమార్, ఖాజా వలి, ఆర్బిఎస్కే మేనేజర్ గుణశేఖర్, హెడ్‌మాస్టర్ రవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోకులం షెడ్లు నిర్మాణాలపై నివేదికలు అందించాలి

(ఫోటో 50)

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: గోకులం షెడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ డ్వామా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరే ట్లోని సమావేశ మందిరం నందు గోకులం షెడ్ల నిర్మాణం పై డ్వామా పిడి, ఏపీవో, ఏపీడీలు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో క్షేత్ర సాయి సిబ్బంది పనితీరు పై వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం గోకులం షెడ్ల నిర్మాణ ప్రగతి పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో ఏన్ని అభివృద్ధి పనులు ఆమోదించడం జరిగింది, ఎన్ని పనులు పూర్తి చేసాము, బిల్లులు జనరేటర్ అయిందా లేదా, పశువుల షెడ్ల గోడల నిర్మాణం ఎంతవరకు వచ్చాయో తెలియజేయాలని డ్వామా పిడిని ఆదేశించారు. మార్కింగ్ చేసిన చోట పనులను వెంటనే ప్రారంభించాలనినాలుగు స్టేజీల్లో బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలనిఆదేశించారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనిచేయాలన్నారు. గోకులం షెడ్ల నిర్మాణంలో ఏపీడీలు, ఏపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మార్కింగ్ చేసిన వెంటనే పనులు ప్రారంభించేలా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేసే విషయంలో కృషి చేయాలని ఆదేశించారు. ఏ పనులు అయితే జరిగాయి ఆ పనులు మాత్రమే ఆన్ లైన్ నందు అప్లోడ్ చేయాలన్నారు. తప్పుడు ఎంట్రీలను నమోదు చేయకుండా ఏవైతే జరిగాయో వాటిని ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలని ఏపీవో లు, ఏపీడివోలు, ఫీల్డ్ అసిస్టెంట్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రవికుమార్, ఏపీవో లు, ఏపీడివోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాణిపాకంలో శాస్త్రోక్తంగా

సంకటహర చతుర్ధి వ్రతం

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో సంకటహర చతుర్ధి వత్రం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి ముగిసిన తర్వాత వచ్చే నాల్గోవ రోజు చవితి రోజున సంకటహర చతుర్ది వ్రతంను శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం సాయంత్రం ఆస్థాన మండపంలో నిర్వహించిన ఈ సంకటహర గణపతి వ్రతంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ పాల్గోన్నారు. వ్రతం అనంతరం ఆలయంలో విఘ్నేశ్వరుడి నిర్వహించిన ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. సంకటహర చతుర్ది వ్రతం పురస్కరించుకొని కాణిపాకం దేవస్థానంలో సిద్ధి, బుద్ధి సమేత శ్రీ విఘ్నేశ్వరుడు బంగారురథంపై ఆశీనులై మాఢవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామి, అమ్మవార్లు విహరిస్తున్న బంగారురథంను స్థానిక శాసన సభ్యులు మురళీమోహన్ స్వయంగా లాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "సంకటహర చతుర్ధి వ్రతం మన జీవితంలో ఉన్న కష్టాలను తొలగించి శాంతిని కలిగిస్తుందన్నారు. భక్తితో ఆచరించే ప్రతి వ్రతం మన ఆధ్యాత్మికతను పెంపొంది స్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, ఐరాల జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు దంపతులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గోన్నారు.

ఘనంగా ప్రపంచ ఏనుగుల దినోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని మొసలి మడుగు గ్రామ సమీపంలోని ఎలిఫెంట్ ప్రాజెక్టు వద్ద అటవి శాఖ అధికారుల ఆద్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎలిఫెంట్ ప్రాజెక్టు వద్ద కర్నాటక నుంచి వచ్చిన కుంకీ ఏనుగులతో పాటు మరో రెండు కలిపి ఆరు ఏనుగులకు పూలను అలంకరించి తదుపరి అన్ని ఏనుగులకు పూజాకార్యక్రమాలు ఘనంగా చేపట్టారు ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా అక్కడికి ముఖ్య అతిథులుగా అటవి శాఖ సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఎన్వి రమణారెడ్డి, ఎఫ్ఆర్ఓ నారాయణ, జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు జిల్లా రైతు సంగం నాయకులు రిటైర్మెంట్ రేంజర్ రిటైర్మెంట్ వెటర్నరీ డిపార్ట్మెంట్ ప్రపంచ ఏనుగుల దినోత్స వం సందర్భంగా పాల్గొని ఏనుగుల ప్రాముఖ్యతను గురించి వివరిం చారు. ఈకార్యక్రమంలోఆటవిశాఖఅధికారులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

టీటీడీకి రూ.1.10 కోట్లు విరాళం



విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : హైదరాబాద్ కు చెందిన కాప్టన్ సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ మంగళ ˇవారం ఉదయం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాళెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134